ఎన్నిసార్లు తిరగాలి

- పీజీఆర్ఎస్.. పరిష్కారం ఎక్కడ?
- బాధితుల అసంతృప్తి


అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

మహారాణిపేట: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుతున్న వినతుల పరిష్కారంపై అర్జీదారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రతి సోమవా రం పీజీఆర్ఎస్‌లో వినతులు అందిస్తున్నప్పటికీ, కొన్ని సమస్యలు పదేపదే సమర్పించాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. పరిష్కార వివరాలతో కూడిన ఎండార్స్‌మెంట్లు సక్రమంగా లేకపోవడం, క్షేత్రస్థాయిలో పరిశీలన జరగకపోవడం వల్ల సమస్యలు రీ–ఓపెన్ అవుతున్నాయని అర్జీదారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదులను పూర్తిస్థాయిలో పరిష్కరించి, తిరిగి రీ–ఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదుదారులతో సంబంధిత శాఖల అధికారులు నేరుగా మాట్లాడి సమస్యను అర్థం చేసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. ఫిర్యాదులను క్లోజ్ చేసే సమయంలో తీసుకున్న చర్యలపై స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని, సర్వీస్ కేటగిరీ, రీ–ఓపెన్ అవుతున్న ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించగా మొత్తం 268 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇందులో రెవెన్యూ క్లినిక్‌కు 14, జీవీఎంసీకి 58, పోలీస్ శాఖకు 31, ఇతర శాఖలకు 165 ఫిర్యాదులు ఉన్నాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, అదనపు కమిషనర్ రమేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లే అవుట్‌లో రహదారులు కలిపేశారు

పద్మనాభం మండలం రేవిడి గ్రామంలో తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రహదారి కల్పించాలని కోరుతూ గ్రామానికి చెందిన సారిక నర్సు నాయుడు సోమవారం పీజీఆర్ఎస్‌లో వినతి పత్రం అందజేశారు. సర్వే నంబర్ 35, 35/1లో తమకు జీరాయితీ భూములు ఉన్నాయని, ఓ ప్రైవేటు లే అవుట్ నిర్వాహకులు గ్రామ రహదారులను లే అవుట్‌లో కలిపేసుకోవడంతో 35 మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయంపై తహసీల్దార్, భీమిలి ఆర్డీవో, వీఎంఆర్‌డీఏ అధికారులకు వినతులు ఇచ్చినా స్పందన లేదన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు.

దళితులపై దాడులకు నిరసనగా బీఎస్పీ ధర్నా


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దళితులు

రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, సామాజిక వివక్షకు నిరసనగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించారు. ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయకత్వంలో కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్‌లో వినతి పత్రం సమర్పించి, అనంతరం కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు.కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కో కన్వీనర్ పెద్దాడ కనక మహాలక్ష్మి, సిటీ కన్వీనర్ అదపాక దాలి రాజు, పార్లమెంట్ ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ రైల్వేస్టేషన్‌కు 130 ఏళ్లు


ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న జీఎం సందీప్ మాథుర్, డీఆర్ఎం లలిత్‌బోహ్రా


ఎగ్జిబిషన్‌ను ఆసక్తిగా తిలకిస్తున్న ప్రయాణికురాలు

ఘనంగా స్టేషన్ మహోత్సవ్

తాటిచెట్లపాలెం: చారిత్రక విశాఖపట్నం రైల్వేస్టేషన్ 130వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రైల్వే మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు వందేళ్లు పైబడిన చారిత్రక రైల్వేస్టేషన్లలో నిర్వహిస్తున్న 'స్టేషన్ మహోత్సవ్'లో భాగంగా విశాఖపట్నం రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సౌత్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1896లో కేవలం రెండు ప్లాట్‌ఫారాలు, రోజుకు సుమారు 200 మంది ప్రయాణికులతో నిరాడంబరంగా ప్రారంభమైన విశాఖ రైల్వే స్టేషన్, ప్రస్తుతం 8 ప్లాట్‌ఫారాల ద్వారా రోజూ 65 వేల మందికి పైగా ప్రయాణికులకు సేవలందిస్తూ అత్యంత రద్దీగల రవాణా కేంద్రంగా ఎదిగిందన్నారు. అత్యాధునిక మొబిలిటీ సెంటర్‌గా దీనిని తీర్చిదిద్దుతూ, ప్లాట్‌ఫారాల సంఖ్యను 14కు పెంచేందుకు ప్రపంచస్థాయి పునరాభివృద్ధి పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. 130 ఏళ్ల చారిత్రక ప్రస్థానాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. విశాఖ రైల్వేస్టేషన్ వాల్తేర్ నుంచి విశాఖపట్నంగా మారిన క్రమంతో పాటు, స్టేషన్ చరిత్ర, గత జ్ఞాపకాలను ప్రతిబింబించే కాఫీ టేబుల్ బుక్, మొమెంటోలను జీఎం సందీప్ మాథుర్, డీఆర్ఎంతో కలిసి ఆవిష్కరించారు. స్టేషన్‌లోని మొదటి నంబర్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన విశాఖపట్నం రైల్వే స్టేషన్ చరిత్రను ప్రతిబింబించే ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను జీఎం, డీఆర్ఎం సందర్శించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్), రైల్వేలోని వివిధ విభాగాల సిబ్బందితో మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. విశాఖపట్నం డివిజన్ డివిజనల్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక గీతాలు, లఘునాటికల ద్వారా రైల్వే చరిత్రను, విశాఖ స్టేషన్ ప్రస్థానాన్ని ఆవిష్కరించారు. 130 ఏళ్ల చరిత్రకు ప్రతీకగా నిర్వహించిన ఈ స్టేషన్ మహోత్సవ్.. విశాఖ రైల్వేస్టేషన్ గత వైభవాన్ని, రైల్వేతో నగరానికి ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని చాటిచెప్పింది. కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు ఈ.శాంతారాం(ఇన్‌ఫ్రా), కె.రామారావు(ఆపరేషన్స్), బ్రాంచ్ అధికారులు, ఇతర రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల సమస్యలపై ఫిర్యాదు


నిరసన వ్యక్తం చేస్తున్న జీవీఎంసీ కాంట్రాక్టర్లు

జీవీఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లు సోమవారం కలెక్టర్, జీవీఎంసీ స్పెషల్ ఆఫీసర్ ఎం. అభిషిక్త్ కిశోర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు, నిధి పోర్టల్ సమస్యలు, ప్యాకేజీ విధానంలో టెండర్ల అంశాలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పీవీ నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. సంజీవరెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ మద్దాల రమేష్, ఏఆర్ అప్పలరాజు, కాళ్ల అప్పలనాయుడు, చిట్టిబాబు, సిరికి శ్రీనివాసరావు, కోడూరు నారాయణరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం అప్పగింతపై విచారణ కోరుతూ ఫిర్యాదు

ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకుడు కింతాడ రాజశేఖర్ కోరారు. సోమవారం పీజీఆర్ఎస్‌లో వినతి పత్రం అందజేశారు. 59వ వార్డు ఎక్స్ సర్వీసెస్‌మెన్ కాలనీలో సర్వే నంబర్ 38లో కొండ పోరంబోకు ప్రభుత్వ స్థలాన్ని తప్పుడు పట్టాలతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై గతంలో ఆర్డీవో, పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదులు చేసినా స్పందన లేదన్నారు.

వక్ఫ్ ఆస్తుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి


ధర్నా చేస్తున్న ముస్లింలు

జిల్లాలోని వక్ఫ్ ఆస్తులు, మసీదులు, దర్గాలు, మదర్సాలు, కబ్రస్తాన్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు ముస్లిం సంఘాలు పీజీఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించాయి. చంగల్రావుపేట జామా మసీదు కమిటీ విషయంలో వక్ఫ్ శాఖ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ మొయిద్దీన్ ముందస్తు సమాచారం లేకుండా ఖాతాలు, ఇతర వ్యవహారాలను పరిశీలించారని ఆరోపిస్తూ విచారణ చేయాలని కోరారు. గాజువాక సున్నీ జామా మసీదు కమిటీలపై ఉన్న వివాదాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే వక్ఫ్ శాఖ ఇన్‌స్పెక్టర్ అహ్మద్ మొయిద్దీన్, అటెండర్ అబ్దుల్ నహీం సుదీర్ఘకాలంగా ఇదే ప్రాంతంలో కొనసాగుతున్నారని, దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కలెక్టరేట్ ఆవరణలోని వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్, ఆడిటర్‌కు సంబంధించిన సమస్యలపై ఇచ్చిన వినతులను పట్టించుకోవడం లేదని ఉత్తర నియోజకవర్గం ఆర్టీఐ అధ్యక్షుడు షేక్ బాబ్జీ ఆరోపించారు.

పోలీస్ పీజీఆర్ఎస్‌కు 100 ఫిర్యాదులు

అల్లిపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సోమవారం 100 ఫిర్యాదులు అందాయి. నగర పోలీసు సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అప్పన్న ఉద్యోగి సస్పెన్షన్

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలోని ఇంజనీరింగ్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న శంకర్‌ను దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకటరావు సస్పెండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడినందుకు ఈ చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.

పెట్టుబడి ప్రాజెక్టులు వేగవంతం చేయాలి


మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

మహారాణిపేట: జిల్లాలో వివిధ రంగాల్లో కుదిరిన అవగాహన ఒప్పందాల అమలును వేగవంతం చేసి, ప్రతిపాదిత పెట్టుబడి ప్రాజెక్టులను త్వరగా కార్యరూపంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం తన చాంబర్‌లో నిర్వహించిన సమీక్షలో ఐటీ, పర్యాటకం, పరిశ్రమలు, చేనేత రంగాల్లోని ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. భూకేటాయింపులు, అనుమతులు, డీపీఆర్‌లపై సమీక్షించి పెండింగ్ అంశాలను పరిష్కరించాలని సూచించారు. పెట్టుబడిదారులతో సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టుల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఏపీఐఐసీ జెడ్ఎం సింహాచలం, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆముక్త, జిల్లా పర్యాటక శాఖ అధికారిణి మాధవి, డివిజనల్ మేనేజర్ జగదీష్, పరిశ్రమల కేంద్రం జీఎం ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ పీజీఆర్ఎస్‌కు 84 వినతులు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

డాబాగార్డెన్స్: జీవీఎంసీ ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 84 వినతులు అందాయి. జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, పీఎం సత్యవేణితో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. అందిన వినతుల్లో అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్స్ విభాగానికి 10, రెవెన్యూ విభాగానికి 8, ప్రజారోగ్య శాఖకు 3, పట్టణ ప్రణాళిక విభాగానికి అత్యధికంగా 41, ఇంజనీరింగ్ విభాగానికి 13, డీడీహెచ్‌కు ఒకటి, యూసీడీకి 8 ఫిర్యాదులు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయభారతి, అదనపు కమిషనర్లు పి.నల్లనయ్య, డీవీ రమణమూర్తి, చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకరరావు, డీసీఆర్ ఎస్.శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి ఇన్‌చార్జ్ కృష్ణంరాజు, యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీవీ రమణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, సీవీఓ కిరణ్‌కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కుర్రకారు స్పీడ్‌కు బ్రేకులు!

- రోడ్లపై స్టంట్లకు చెక్.. 46 వాహనాలు సీజ్
- 14 డ్రంక్ అండ్ డ్రైవ్.. 20 ట్రిపుల్ రైడింగ్ కేసులు

బీచ్‌రోడ్డు: రోడ్లపై బైక్‌లతో వేగంగా దూసుకెళ్లడం.. ప్రమాదకర స్టంట్లు చేయడం.. రేసింగ్‌లతో హల్‌చల్ చేస్తున్న కుర్రకారుకు త్రీటౌన్ ట్రాఫిక్ పోలీసులు కళ్లెం వేశారు. ఆర్కే బీచ్, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాల్లో శనివారం, ఆదివారం రాత్రి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన 46 వాహనాలను సీజ్ చేశారు. మోడిఫైడ్ సైలెన్సర్లతో భారీ శబ్దాలు చేస్తూ స్టంట్లు చేసిన 5 బైక్‌లు, ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడిన 20, లైసెన్స్ లేకుండా నడిపిన 4, మైనర్లు నడిపిన 3, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడిన 14 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు త్రీటౌన్ సీఐ అమ్మినాయుడు, ఎస్ఐ ధనుంజయ్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు. పట్టుబడిన వారంతా 19 నుంచి 25 ఏళ్లలోపు యువకులేనని సీఐ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల సమయంలో పోలీసులను చూసి కొందరు బైక్‌లను వదిలి పరారయ్యారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా వారిని గుర్తించి పట్టుకునే పనిలో పోలీసులు నిమగ్నమై ఉన్నారు.

కలెక్టరేట్‌లో మొరాయించిన లిఫ్ట్



మొరాయించిన లిఫ్ట్.. వీల్ చైర్‌లో వృద్ధురాలి అవస్థలు

మహారాణిపేట: సోమవారం కలెక్టరేట్‌లో లిఫ్ట్‌లు పనిచేయకపోవడంతో పీజీఆర్ఎస్‌లో వినతులు ఇచ్చేందుకు వచ్చిన వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మెట్లు ఎక్కలేని వారు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం లేక ఇతరుల సాయంతో వినతులు పంపించాల్సి వచ్చింది. ఉన్న రెండు లిఫ్ట్‌లలో ఒకటి చాలాకాలంగా మరమ్మతులకు గురైంది. సోమవారం మరో లిఫ్ట్ కూడా పనిచేయకపోవడంతో సమస్య తీవ్రంగా మారింది.

పలు రైళ్లకు అదనపు కోచ్‌లు

తాటిచెట్లపాలెం: పండగల సమయంలో ప్రయాణికుల వెయిటింగ్ లిస్ట్‌ను తగ్గించేందుకు విశాఖ డివిజన్ పరిధిలో నడిచే పలు రైళ్లకు అదనంగా థర్డ్ ఏసీ కోచ్‌లను జత చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. భువనేశ్వర్–కేఎస్ఆర్ బెంగళూరు (18463) ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 1 నుంచి 31 వరకు, తిరుగు ప్రయాణంలో కేఎస్ఆర్ బెంగళూరు–భువనేశ్వర్ (18464) రైలుకు అక్టోబరు 2 నుంచి నవంబరు 1 వరకు ఒక థర్డ్ ఏసీ కోచ్ జత చేస్తారు. అలాగే భువనేశ్వర్–తిరుపతి (22879) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు అక్టోబరు 3 నుంచి 31 వరకు, తిరుగు ప్రయాణంలో తిరుపతి–భువనేశ్వర్ (22880) రైలుకు అక్టోబరు 4 నుంచి నవంబరు 1 వరకు ఒక థర్డ్ ఏసీ కోచ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

రెడ్‌క్రాస్ సభ్యత్వం తీసుకోవాలని కలెక్టర్ పిలుపు

మహారాణిపేట: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వం తీసుకుని సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిశోర్ అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లాలో రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుని సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ప్రజలకు అవసరమైన సమయంలో సహాయ సేవలు అందించడంలో రెడ్‌క్రాస్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. మరింత మందిని సభ్యులుగా చేర్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

జీవీఎంసీ సిటీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా సీపాన

డాబాగార్డెన్స్: జీవీఎంసీ సిటీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా డాక్టర్ సీపాన జయరామ్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జీవీఎంసీ పరిధిలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా పనిచేసిన జయరామ్.. ప్రస్తుతం సాలూరు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2025 జూన్‌లో ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో ఆయనపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. సాలూరులోని ఆయన కార్యాలయం, నివాసంతో పాటు విశాఖ, నందిగామ తదితర ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. తాజాగా ప్రభుత్వం ఆయనను జీవీఎంసీ సిటీ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

కెనరా బ్యాంక్ Canara Bank — A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం-I
డి.నెం.9-29-15/7, పద్మావతి టవర్స్, బాలాజీనగర్, సిరిపురం, విశాఖపట్నం-530003. ఫోన్: 9912192515

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

... 23-10-2026 ... రూ.15,21,286.25 ...

ఇ-వేలం తేదీ & సమయం: 23-10-2026, ఉ. 02.00 గం. నుండి మ. 03.00 గం.ల వరకు

రిజర్వు ధర: రూ. 29,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 2,90,000/-

www.canarabank.com ... https://baanknet.com ... ఫోన్: 9912192515 / 0891-2529393 / 8331019134 ... 8291220220 ... support.baanknet@psballiance.com

తేదీ: 25-09-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్ : పరిపాలనా కార్యాలయం (ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 96669 09050, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

... https://baanknet.com/eauction-psb/x-login ...

ఇవేలం తేదీ & సమయం : 16-10-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేదీ మరియు సమయం
ఆస్తి-1: ...	1,20,00,000/-	12,00,000/-	50,000/-	29-09-2026 నుండి 15-10-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు
ఆస్తి-2: ...	98,00,000/-	9,80,000/-	50,000/-	

... https://www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... M/s. PSB Alliance & M/s. Baanknet ... 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com ... CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.96669 09050 ...

తేదీ:24-09-2026, ప్రదేశం: విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



సాక్షి క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **HABIBUNNISA BEGUM** (New Name), W/o Abdul Khuddus, Previously called as **HABEEBUNNISA BEGUM** (Old Name), Resident of D.No. 5-13, Peddapalem, Islampeta, Peddagantyada, Visakhapatnam - 530031. I have changed my Name from **HABEEBUNNISA BEGUM** (Old Name) to **HABIBUNNISA BEGUM** (New Name) Hence forth will be called as **HABIBUNNISA BEGUM** (New Name) for all purpose

CHANGE OF NAME
I, **ABDUL KHUDDUS** (New Name), S/o Abul Khader, Previously called as **MD. KUDDUSH** (Old Name), Resident of D.No. 5-13, Peddapalem, Islampeta, Peddagantyada, Visakhapatnam - 530031. I have changed my Name from **MD. KUDDUSH** (Old Name) to **ABDUL KHUDDUS** (New Name) Hence forth will be called as **ABDUL KHUDDUS** (New Name) for all purpose

LOST CERTIFICATE
I, **MARADANA VINAY**, S/o. MARADANA SEETAMU NAIDU, residency at D.No. 58-14-157, Netaji Colony, Shanthi nagar, NAD Kottaroad, Visakhapatnam. SSC Certificate bearing Regd No. **2038113400** on 29-07-2026. While I was travelling from my village Bobbili to NAD Junction. If anybody found, please return to the above address. **Phone: 9908491224, 9866605679**

CHANGE OF NAME
I, **ARAFAT MOHAMMED** S/o. Mohammad Khader Ali, Residing at D.No. 23-21-13, Seetaramnagar, Behind New Era School, B.C.Road, New Gajuwaka, Visakhapatnam - 530026, A.P. Now Changed my Daughter Name from **SHEIK ARAFAT ARFA SULTHANA** (Old Name) to **SHEIK ARFA** (New Name). Henceforth she will be called as **SHEIK ARFA** (New Name) for all purpose.

■ వడ్లపూడిలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Qly: 10th పాస్/ఫెయిల్ వ: 48 సం॥లోపు, జీతం+ESI+PF (విశాఖ స్టీల్ దగ్గర) సంప్ర: 8019678204 [SCA26014113]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 16008]

Wanted
■ అనకాపల్లి పరవాడ ఫార్మసిటీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్లు కావలెను. జీ.15000, 21000+ PF, ESI 2000, 26 రోజులు, 8గం.డ్యూటీ. ✆ 9966 707 846 [B-803453]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ — లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:
మురళీనగర్, మాధవధార, NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90101 33346
డాబాగార్డెన్స్, జగదాంబ : 70759 89701
MVP కోలనీ, మద్దిలపాలెం : 90101 33346
గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.525/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం